www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ నివాసంలో కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పలువురు క్రిస్టియన్ మత పెద్దలు,చర్చి ఫాదర్లు ... కార్యక్రమంలో పాల్గొన్న మంత్రిమహమ్మద్ అజారుద్దీన్,ఎంపీ మల్లు రవి.

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 26, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 215 | పేజీలు: 08 | వెల: 5/



## ఒడిశాలో మావోయిస్టు కీలక నేత గణేశ్‌తో సహా ఆరుగురు మృతి

**ఒడిశా:** ఒడిశాలోని కందమాల్ జిల్లాలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే హతమయ్యాడు. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో అతడితోపాటు మరో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అందులో మహిళలు కూడా ఉన్నారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పోస్ట్ చేశారు. హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం అని అధికారులు తెలిపారు

"ఒడిశాలోని కంధమాల్‌లో జరిగిన ఒక భారీ ఆపరేషన్‌లో, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికేతో సహా 6 మంది నక్సలైట్లు ఇప్పటివరకు హతమయ్యారు. ఈ కీలక విజయంతో, ఒడిశా నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందడానికి అంచున నిలిచింది. 2026 మార్చి 31వ తేదీలోపు నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అమిత్ షా పోస్ట్ చేశారు.

ఉయికే గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో పనిచేశారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషిచేశారు. ఆయన తలపై రూ.1.1 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రంలో ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోగల కంధమాల్ జిల్లా బెల్ఘర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మా అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది.

మొత్తం 23 టీమ్‌లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని, అందులో 20 స్పెషల్ ఆపరేషన్ టీమ్స్, రెండు సీఆర్‌పీఎఫ్ టీమ్స్, ఒక బీఎస్ఎఫ్ టీమ్ ఉన్నాయని చెప్పారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ సందర్భంగా ఎదురుపడిన మావోయిస్టులతో ఎదురుకాల్పులు జరిగాయని భద్రతా బలగాలు వెల్లడించాయి. కాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా, వారిలో గణేశ్ ఉయికే తోపాటు రాయగఢ్ ఏరియా కమిటీ సభ్యుడు బారి అలియాస్ రాకేష్, చమ్రు, రూప ఉన్నారు. మిగతా ఇద్దరిని గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు.ఘటనా స్థలంలో ఒక రివాల్వర్, పాయింట్ 303 రైఫిల్, ఒక వాకీ-టాకీ సెట్టు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గణేశ్ ఉయికే తలపై రూ.1.1 కోట్ల రివార్డు ఉండగా, బారి తలపై రూ.22 లక్షలు, అమృత్ తలపై రూ.1.65 లక్షల రివార్డు ఉందని పేర్కొన్నారు.

# వాజ్‌పేయికి సేవ చేయడం నా అదృష్టం..



- వాజ్‌పేయిజీవితాంతం విలువలతో కూడిన రాజకీయాలు చేశారు
- ప్రత్యర్థులు విమర్శించినా సంయమనం కోల్పోలేదు
- ఇప్పుడు తిడితేనే నాయకులనుకుంటున్నారు
- అటల్ జీ రాజకీయ జీవితం నుంచి యువత పాఠాలు నేర్చుకోవాలి
- ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్ లో మాజీ ప్రధాని, భారత రత్నఅటల్ బిహారీ వాజ్‌పేయిజయంతి సందర్భంగా జరిగిన అటల్ సుపరిపాలన సమ్మేళనం కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** భారతదేశ రాజకీయ యవనికపై అటల్ బిహారీ వాజ్‌పేయిఒక ధ్రువతార. నైతిక విలువలకు నిలువుటద్దం. 1980 నుంచి వారికి సేవ చేసే అవకాశం నాకు దక్కింది. నాడు దత్తాత్రేయ, నేను ఇద్దరం పార్టీ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో, ఏ జిల్లా పర్యటనకు వెళ్లినా హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత, వాజ్‌పేయిఅన్ని ఏర్పాట్లు మేమే చూసుకునేవాళ్లం. హిందీ, తెలుగు, ఇంగ్లీష్ పత్రికలు తీసుకెళ్లి అందించడం, వారికి సేవ చేయడం నాకు జీవితంలో లభించిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను.

వాజ్‌పేయి హైదరాబాద్‌కు వచ్చారంటే, స్థానిక ప్రజలు సహజంగానే ఆయన వెంట నడిచేవారు. నిజాం కాలేజీలో ఆయన బహిరంగ సభ నిర్వహించినప్పుడు, ఆయన ఉపన్యాసాన్ని వినేందుకు జిల్లాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేవారు. ఆయన ప్రసంగాల్లో అంతటి ఆకర్షణ, ఆలోచనల లోతైన విశ్లేషణ ఉండేది.వాజ్‌పేయిప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు, హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైలులో కార్యకర్తలమంతా కలిసి వెళ్లాం. ఆ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆయనను అవహేళన చేసేది. కానీ ఎవరైతే హేళన చేశారో, వారి కళ్లముందే అటల్ బిహారీ వాజ్‌పేయిమూడుసార్లు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అదే ఆయన రాజకీయ జీవితానికి సరైన సమాధానం. పార్లమెంటులో వాజ్‌పేయిమాట్లాడుతుంటే, ప్రతిపక్షాలు కూడా నిశ్శబ్దంగా విని తీరేవి. 'ఇప్పుడు ఆయన ఏమంటారు?' అనే ఆసక్తితో సభ మొత్తం ఆయన వైపు చూస్తుండేది. ఆయన ప్రసంగం ఒక కవితలా, ఒక ప్రవాహంలా సాగేది. బహిరంగ సభల్లో ఎన్నిసార్లు మాట్లాడినా ప్రజలంతా వినేందుకు ఆసక్తిగా తరలివచ్చేవారు.

వాజ్‌పేయి అచంచల దేశభక్తుడు, గట్టి జాతీయవాది, గొప్ప



కవి. దేశంలోని వర్తమాన రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులను కూడా కవిత్వ రూపంలో వివరించే అసాధారణ ప్రతిభ ఆయనది. సమస్యలను మాత్రమే కాదు, పరిష్కార మార్గాన్ని కూడా ఆయన తన మాటల్లో చూపించేవారు. ఒక సందర్భంలో నెహ్రూ పార్లమెంటులో చైనా గురించి మాట్లాడుతూ అక్సాయ్ చిన్ ప్రాంతాలపై 'అక్కడ గడ్డి కూడా మొలవదు' అని వ్యాఖ్యానించినప్పుడు, వాజ్‌పేయి సంయమనంతో చురుకైన ప్రతి స్పందనతో సమాధానం ఇచ్చారు. అలా ఆయన మాటలు ఎప్పుడూ హేళనకు కాదు, ఆలోచనకు దారి చూపేవి. అటల్ బిహారీ వాజ్‌పేయిసంకీర్ణ ప్రభుత్వాన్ని ఎలా నడపాలో దేశానికి చూపించిన నాయకుడు. ఆయన నేతృత్వంలో డీఎంకే, అన్నాడీఎంకే వంటి విభిన్న భావజాలాలున్న ప్రాంతీయ పార్టీలతో కూడిన ప్రభుత్వం కూడా సమర్థవంతంగా పనిచేసింది. ఇది ఆయనలో ఉన్న రాజకీయ పరిణతి, సమన్వయ శక్తికి నిదర్శనం.

ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ జీ భారతదేశ గౌరవాన్ని ప్రపంచ దేశాల ముందు సగర్వంగా నిలబెట్టారు. ఆయన కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఒక గొప్ప మానవతావాది, అద్భుతమైన కవి, అంతకంటే గొప్ప వక్త. అందుకే ప్రత్యర్థి పార్టీల నాయకులు కూడా ఆయనను గౌరవించే 'అజాతశత్రువు'గా చరిత్రలో నిలిచిపోయారు. పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా వంటి అగ్రదేశాలు మనపై ఆంక్షలు విధిస్తామని బెదిరించాయి. అయినప్పటికీ అటల్ జీ ఎక్కడా వెనకడుగు వేయలేదు. ప్రపంచానికి తెలియకుండా పోఖ్రాన్ గడ్డపై అణు పరీక్షలు జరిపి, భారత్ ఒక శక్తివంతమైన దేశమని ప్రపంచానికి స్పష్టంగా చాటిచెప్పారు. ఆ నిర్ణయంతో భారత్ అణుశక్తి కలిగిన దేశంగా ప్రపంచ పటంపై గౌరవస్థానాన్ని సంపాదించింది.అణు పరీక్షల అనంతరం అమెరికాతో పాటు మరికొన్ని దేశాలు భారత్‌పై ఆర్థిక ఆంక్షలు విధించాయి. భారత్‌తో వ్యాపారాలు చేయవద్దంటూ నిషేధాలు పెట్టాయి. అయినప్పటికీ దేశ ప్రజలందరినీ ఏకం చేసి, ఆ సంక్షోభాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నారు. చివరకు ఆ ఆంక్షలు విధించిన దేశాలే వెనక్కి తగ్గే పరిస్థితి వచ్చింది.

అటల్ బిహారీ వాజ్‌పేయిఅడుగుజాడల్లో మనమంతా నడవాలి. 1977లో ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు, జనసంఘ్‌తో పాటు అనేక మంది ప్రజాస్వామ్య నాయకులను జైలుల్లో నిర్బంధించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించడం జరిగింది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో అటల్ బిహారీ వాజ్‌పేయిఅసాధారణ ధైర్యంతో ముందుకు వచ్చి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలనే లక్ష్యంతో జనసంఘ్‌ను జనతా పార్టీలో విలీనం చేశారు. ఈ నిర్ణయం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచింది. ఆ తర్వాత జనతా పార్టీలో భాగంగా జనసంఘ్‌కు చెందిన సుమారు 90 మంది ఎంపీలు పార్లమెంటుకు ఎన్నికయ్యారు.



## హద్దు మీరితే కఠిన చర్యలు..

### - సీపీ సజ్జనార్ వార్నింగ్

**హైదరాబాద్,డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):**

నూతన సంవత్సరం సందర్భంగా భాగ్యనగరంలో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇవాళ(మంగళవారం) క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేపటి(బుధవారం) నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ప్లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్.

## కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క కుటుంబాన్ని మాత్రమే కీర్తించాయి

### ఒక్క కుటుంబానికే ఘనతలన్నీ ఆపాదించాయి

### ప్రధాని మోదీ విమర్శలు

**లక్నో:** స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క(నెహ్రూ) కుటుంబాన్ని మాత్రమే కీర్తిస్తూ మిగతా జాతీయ నాయకులను విస్మరించాయని ప్రధాని మోదీ విమర్శించారు. ఘనతలన్నీ ఒక్క కుటుంబానికే ఆపాదించారనే విషయం ఎవరూ మరచిపోవద్దని ఆయన నెహ్రూ కుటుంబాన్ని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని రాష్ట్ర ప్రేరణా స్థల్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా 65 అడుగుల కాంస్య విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు. ఇదే చోట శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహాలను కూడా ప్రధాని ఆవిష్కరించారు.



98 వేల అడుగుల విస్తీర్ణంలో కమలం ఆకారంలో నిర్మించిన మ్యూజియాన్ని కూడా ప్రారంభించారు. వాజ్‌పేయి ప్రాతినిధ్యం వహించిన ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం రక్షణ ఉత్పత్తుల తయారీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచ బోతుందన్నారు. గత ఎన్డీయే ప్రభుత్వాల సుపరిపాలనను మరింత ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తగా చెత్త ఊడ్చా... పార్టీ జెండా కట్టా

### నేను జీవితకాలం పార్టీ కార్యకర్తను: శివకుమార్

**బెంగళూరు:** తాను వేదికలెక్కి ప్రసంగాలు చేయలేదని, కాంగ్రెస్ కార్యకర్తగా చెత్త ఊడ్చానని, పార్టీ జెండా కట్టానని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. బెంగళూరు సదాశివనగర్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను గురువారం కలిసిన తర్వాత శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ...తాను పార్టీ కార్యకర్తగా ఉండేందుకు ఆసక్తి చూపుతున్నానన్నారు. డీసీఎం పదవితో సంతృప్తిగా ఉన్నానని ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా 'అవును నేను జీవితకాలం పార్టీ కార్యకర్తను' అంటూ కాంగ్రెస్ పార్టీకి ఏం కావాలో అన్నీ చేశానని స్పష్టం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడితో నాయకత్వ మార్పు అంశమై మాట్లాడారా అనే ప్రశ్నకు...ఎటువంటి విషయాలపైనా చర్చించ లేదని, అటువంటి అవసరం కూడా లేదని తెలిపారు. 'మీ శ్రమకు ఫలితం లభిస్తుందా' అనే ప్రశ్నకు మీడియా అడిగిన అన్నింటికీ సమాధానాలు చెప్పలేమంటూ దాటవేశారు.

# తెలంగాణ ఐఏఎస్ అధికారుల జంబ్లింగ్

### 28 మంది అధికారులకు కొత్త బాధ్యతలు

### జిల్లాల అదనపు కలెక్టర్లు, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ల బదిలీ

### మున్సిపల్ శాఖకు జయేష్ రంజన్.. టీజీపీఎస్సీకి హరిత

### పాలనలో వేగం పెంచేలా సర్కార్ నిర్ణయం

### కీలక పోస్టుల్లో కొత్త అధికారుల నియామకం

**హైదరాబాద్,డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా 28 మంది ఐఏఎస్, నాన్-కేడర్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హైదరాబాద్ మహా నగర పాలక సంస్థలోని అన్ని జోన్లకు కొత్త కమిషనర్లను నియమిం చడంతో పాటు, పలు జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లను మారుస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం, సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను అదనంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును ఆ బాధ్యతల నుండి తప్పించారు.

జయేష్ రంజన్ పర్యాటక, క్రీడలు మరియు పురావస్తు శాఖల బాధ్యతలను కూడా అదనంగా కొనసాగిస్తారు. హైదరాబాద్ మున్సిపల్ యంత్రాంగంలో (జీహెచ్‌ఎంసీ) జోనల్ కమిషనర్లుగా భోరడే హేమంత్ సహదేవరావు (శేరిలింగంపల్లి), అపూర్వ చౌహాన్ (కూకట్‌పల్లి), సందీప్ కుమార్ ఝా (కుత్బుల్లాపూర్), ఎస్. శ్రీనివాస్ రెడ్డి (చార్మినార్), జి. ముకుంద రెడ్డి (గోల్కొండ) నియమితులయ్యారు. వీరితో పాటు ప్రియాంక అలా (ఖైరతాబాద్), అనురాగ్ జయంతి (రాజేంద్రనగర్), ఎన్. రవి కిరణ్ (సికింద్రాబాద్), కె. చంద్రకళ (శంషాబాద్), హేమంత కేశవ్ పాటిల్ (ఎల్బీ నగర్), సంచిత్ గంగ్వార్ (మల్కాజిగిరి) మరియు రాధిక గుప్తా (ఉప్పల్) బాధ్యతలు స్వీకరించనున్నారు.

రాధిక గుప్తా మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ బాధ్యతలను కూడా కొనసాగిస్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా ఉన్న ఎం. హరిత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో అదే జిల్లాకు చెందిన అదనపు కలెక్టర్ గరిమ



అగర్వాల్ పూర్తి స్థాయి కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఐటీ శాఖలో ఉన్న భావేష్ మిశ్రాను పరిశ్రమల శాఖ అదనపు సీఈఓగా నియమించగా, అక్కడ పనిచేస్తున్న ఈ.వి. నరసింహా రెడ్డి మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మలెంపాటి నారాయణపేట అదనపు కలెక్టర్‌గా వెళ్లనున్నారు. మానవ హక్కుల కమిషన్ కార్యదర్శి ఏ. నిర్మలా కాంతి వెస్లీకి ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు, దీనితో ఎం. దాన కిషోర్ ఆ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫివుల్లాకు మైనారిటీ ఫైనాన్స్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ల అదనపు బాధ్యతలు అప్పగించారు.

మరికొన్ని కీలక నియామకాల్లో, పోస్టింగ్ కోసం వేచి చూస్తున్న జి. జితేందర్ రెడ్డి హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా, పి. కదిరవన్ హైదరాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ జీఎంగా ఉన్న డి. హనుమంతు నాయక్ అదే సంస్థకు వీసీ అండ్‌ఎండీగా అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. యాదాద్రి భువనగిరి అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, వికారాబాద్ అదనపు కలెక్టర్ జి. లింగ్యా నాయక్ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శిగా నియమితులయ్యారు. దీనితో మాండ మకరందు ఎన్నికల సంఘం బాధ్యతల నుండి తప్పుకోనున్నారు.

# కేసీఆర్ హయాంలో ఆంధ్రా వాళ్ళుబాగుపడ్డారు

### -ఆంధ్రా వాళ్లకు ఆస్తులు సంపాదించుకునే అవకాశం కల్పించారు

### - మిమ్మల్ని లాగులో తొండలు విడిచి రైతులు కొడతారు

### - మగ పుట్టుక పుడితేపోలీసులు లేకుండా మహిళల వద్దకు వచ్చి 2,500 వస్తుందా లేదా అడగాలి: మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్,డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష చూస్తే అసహ్యంగా ఉంది.సర్పంచుల సన్మాన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడే భాష ఇదేనా? సర్పంచుల మీటింగ్‌లో రేవంత్ రెడ్డి బూతు మాటలు మాట్లాడారు. సర్పంచులకు సీఎం ఏం సందేశం ఇచ్చారు? సీఎం రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలి. తొండలు,పేగులు గురించి సీఎం మాట్లాడుతున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య,నీలం సంజీవ రెడ్డి,మర్రి చెన్నారెడ్డి,ఎన్టీఆర్, కేసీఆర్‌లాంటి వాళ్ళు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నారు. కె.కేశవరావులాంటి వాళ్ళు సీఎం రేవంత్ రెడ్డికి సలహాదారులుగా ఉన్నారు. రేవంత్ రెడ్డి బూతు శాస్త్రం మాట్లాడుతున్నారు. కేసీఆర్ తెలంగాణ తేకుండా ఉంటే రేవంత్ రెడ్డి సీఎం అయ్యేవారా? జైపాల్ రెడ్డి ఇంగ్లీషులో మాట్లాడితే పదాలకు అర్థం డిక్షనరీలో వెతుక్కునే వారు. రేవంత్ రెడ్డి మాట్లాడే బూతులు ఏ డిక్షనరీలో చూడాలి. మేడిగడ్డ బ్యారేజీని పేల్చారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లను రిపేర్ ఎందుకు చేయలేదు?

పాత కాంట్రాక్టు సంస్థకు ఎందుకు రిపేర్ పనులు ఇవ్వలేదు? గాంధీ




కుటుంబంలో వారసులు రాజకీయాల్లోకి రాలేదా? రెండు ఎంపీల నుంచి బీజేపీ దేశంలో అధికారంలో ఉంది.నాలుగు వేల గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి సర్పంచులు ఉన్నారు. బిఆర్ఎస్ ఎట్లా ఖతం అవుతుంది?

ఆంధ్రా వాళ్లకు ఆస్తులు సంపాదించుకునే అవకాశం కేసీఆర్ కల్పించారు. కేసీఆర్ హయాంలో ఆంధ్రా ప్రాంతం వాళ్ళు బాగుపడ్డారు. కేసీఆర్ ఏదైనా చిన్న మాట అంటే దాన్ని సాకుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ ఆంధ్రా,తెలంగాణ అనే తేడా లేకుండా పాలన చేశారు. భూమి ఉన్నంత వరకు బిఆర్ఎస్ ఉంటుంది.కేసీఆర్ మూడవ సారి సీఎం అవుతారు. కాంగ్రెస్,బీజేపీ కలిసి పాలమూరు, రంగారెడ్డికి జాతీయ హోదా తీసుకురావాలి. 42 శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు పెట్టాలి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## క్రీడాకారులకు గుడ్లు,అరటిపండ్లు అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కబడ్డీ,వాలీబాల్ శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు వారం రోజులపాటు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గుడ్లు,అరటి పండ్లు పంపిణీ చేసిన గడ్డం సతీష్ గౌడ్.ఈ కార్యక్ర మంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, యువజన మండలి మాజీ కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, ఉప్పలయ్య, హరిబాబు, బాబు, రాము, మురళి,నరేష్,నవీన్, సాయికుమార్, సూర్య, వెంకటేష్,మదన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై మల్లేశ్ నీ అభినందించిన సిఐ శంకర్ గౌడ్

**మోటకొండూరు, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో రెండు సంవత్సరాలుగా ఏఎస్సై గా వీధుల నిర్వహిస్తున్న అస్పల మల్లేష్ కి ఎస్ఐగా పదోన్నతి రావడంతో యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఏం శంకర్ నూతన ఎస్సై మల్లేష్ ని అభినందించారు.



మోటకొండూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ గౌడ్ సందర్శించి అనంతరం నూతన ఎస్సై మల్లేశ్ కి శుభాకాంక్షలు తెలిపి బాధ్యతలు అప్పజెప్పారు ,విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ ఎస్సై అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు .

## ర్యాకల పెంటయ్య దశదినకర్మ

### పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**భువనగిరి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ తండ్రి ర్యాకల పెంటయ్య ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.



గురువారం రోజున నిర్వహించిన ర్యాకల పెంటయ్య దశదిన కర్మలో ప్రజా ప్రతినిధులు, పలువురు రాజకీయ ప్రముఖులు, పలు శాఖల అధికారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డిసిసి అధ్యక్షులు , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ప్రభుత్వ




విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, సర్పంచులు,మాజీ సర్పంచులు, మున్సిపల్ మాజీ చైర్మన్లు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సుద్దాల గ్రామ ప్రజలకు సురక్షిత శుద్ధ త్రాగు జలాలు అందించడమే ప్రధమ ధ్యేయం

**- సుద్దాల గ్రామ నూతన పాలకవర్గం.**

**ప్రజా శ్రేయస్సు కై కలిసికట్టుగా పనిచేస్తాం: సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్.**

**అన్ని వర్గాలకు అండగా ఉంటాం: ఉప సర్పంచ్ కాసం నాగేష్ గుప్తా.**

**సుద్దాల నూతన పాలకవర్గంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.**

**గుండాల, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** సుద్దాల గ్రామంలో గత స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఇచ్చిన సూచించిన హామీల మేరకు గ్రామ ప్రజలకు ప్రధమంగా శుద్ధ త్రాగు జలాలను అందజేసే ఉద్దేశంతో గురువారం నూతన పాలకవర్గం అడుగు ముందుకేసింది ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా గ్రామ నూతన పాలకవర్గ సభ్యులు మరియు పుర ప్రముఖులు విద్యావంతుల పాల్గొని నూతన శుద్ధ త్రాగునీటిని అందించే దిశగా వాటర్ ఫిల్టర్ ను రిపేర్ చేపించి మునుపటి మాదిరిగానే 20 లీటర్లు రెండు రూపాయల చొప్పున గ్రామ ప్రజలకు అందించనున్నారు. ఈ యొక్క శుద్ధ జలాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ నూతన పాలకవర్గం తెలియపరిచారు.

సుద్దాల గ్రామ ప్రజలు నూతన వర్గంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తాజా సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్ తాజా ఉప సర్పంచ్ కాసం నాగేష్ గుప్తా వార్డు సభ్యులు బద్దుల రేణుక శ్రీనివాస్ సభ్యులు యామగాన్ని మైసయ్య గౌడ్,యామ గాని జయమ్మ, ఎల్లయ్య గౌడ్ ,కొండపల్లి మౌలాలి గడుగు నరసింహ ఏలే అనిత శివాజీ గడ్డమీది వెంకటేష్ మబ్బు యాదగిరి మరియు గ్రామ ప్రముఖులు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడ్డమీద పాండారి గౌడ్ తాజా మాజీ ఉపసర్పంచ్ బత్తిని రవి ఏలా కృష్ణ భక్తిని రాజు గూడ రాజు కుమారస్వామి శ్రీ మోహన్ దశరథ తోటకూరి బిక్షం గడ్డమీద పరశురాములు గౌడ్,గూడ నరసింహులు అండ్ మోహన్ రెడ్డి పరంధాములు వెంకటేష్ గౌడ్ పులకంటి నర్సిరెడ్డి తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

## నూతన పాలక వర్గాన్ని గెలిపించిన ప్రజలకు సేవ చేయాలి

### సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్, ఉప సర్పంచ్ కాసం నాగేష్ గుప్తాకు ఘన ఆత్మీయ సన్మానం

**- సామజిక వేత్త బొంబాయి గడ్డమీది అంజయ్య.**

**గుండాల, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** గుండాల మండలంలో సుద్దాల నూతన ఎనికైన సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్ ఉప సర్పంచ్ కాసం నాగేష్ గుప్తాను సామాజికవేత్త గడ్డమీది అంజయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఈ ఎన్నికల హోరాహోరీగా జరిగిన పోటీలో టిఆర్ఎస్ బల పర్చిన అభ్యర్థి మహోదయ్ గౌడ్,నాగేష్ గుప్తా ఘన విజయం సాధించడం పట్ల ఆయన శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన గడ్డమీది మహోదయ్ గౌడ్,కాసం నాగేష్ గుప్తా, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని శాలువతో సత్కరించి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్,మాజీ ఉప సర్పంచ్



బత్తిని రవి గౌడ్,మార్కెటింగ్ మాజీ చైర్మన్ మిరాల కుమారా స్వామి,తదితరులు పాల్గొన్నారు.




## కల్వరి కరుణ చర్చలో క్రిస్మస్ ఆరాధన

**నల్లగొండ,డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** కల్వరి కరుణ చర్చ లో క్రిస్మస్ ఆరాధన బిషప్ సమర్పణ్ కుమార్ గారు వాక్య సందేశం అందించారు. యేసు ప్రభువు ఈ లోకం ఒక మనిషి గా వచ్చి సర్వ లోకము ను పాపం నుండి రక్షించారని సందేశం అందించారు. బ్రదర్ విక్టర్ ఎజెకియా ప్రేమ క్షమాపణ గురించి యేసు ప్రభువు బోధన తెలియ చేశారు. ఉన్నారు అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బిషప్ ఝాన్సీ రాణీ, హెప్సీభా, టైటస్, అరవింద్, జాన్, పుష్ప, అనిత, జెస్సీ, రాబర్ట్సన్ , కిరణ్, షాలిని స్పర్జన్ , ప్రీతి, మిరాకిల్ తదితరులు పాల్గొన్నారు



## సర్పంచ్ నా మీద అర్ధరహితమైన ఆరోపణలు చేయడం సరికాదు

**- మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం**

**గట్టుప్పల, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** నూతన సర్పంచ్గా గెలుపొందిన నామని జగన్నాధం ప్రమాణస్వీకారం రోజున నా మీద వ్యక్తిగత రాజకీయ ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అధికారిక ప్రమాణస్వీకారం రోజున సర్పంచ్ గ్రామంలో ఐదు సంవత్సరాల కాలంలో ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు చెప్పకుండా తన మీద రాజ కీయ ఆరోపణలు చేయడన్నీ తీవ్రంగా ఖండించారు,సర్పంచ్ ఎన్నికల్లో అధికంగా ఖర్చు అయ్యాయని డిప్రెషన్ లోనయ్యి విమర్శలు చేస్తున్నారని అన్నారు గతంలో సర్పంచ్ ఉన్న నామని జగన్నాధం ఫార్మ కంపెనీ కి డబ్బులు తీసుకుని అనుమతులు ఇచ్చిన చరిత్ర వారిదని మండిపడ్డారు,గతంలో పార్టీ కి కట్టుబడి ఉండి మా సొంత అన్నాని కాదని నిన్ను గెలిపించిన చరిత్ర తమదని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు, ప్రజల క్షేమం పట్ల నీకు ఏ మాత్రం శుత్తశుద్ధి



ఉన్న ఫార్మ కంపెనీ అనుమతులు రద్దు చేపించాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో వార్డు సభ్యులు పున్న కిషోర్,పున్న ఆనంద్, చిలుకురి ఆంజయ్య,తీరందాసు ఆనంద్, నారని జగన్,బొల్లెపల్లి వెంకటేశం,కర్నాటి శ్రీనివాస్, చేరుపల్లి క్రిష్ణ , దుబ్బాక మల్లేశం,గంజి కృష్ణయ్య పగిల్లా హనుమంతు,చేరుపల్లి నగేష్ ,నేలాంటి వెంకటేశం, కర్నాటి విరేశం,కుకూడాల స్వామి,కమ్మం రాజశేఖర్ నరేష్ కుకూడాల వినోదు,దోర్నాల బాలక్రిష్ణ, చిలువేరు అయోధ్య,ఏలే నాగేశ్వరరావు,పున్న స్వామి, తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నల్లగొండ,డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** న్యూ జెరూసలేం చర్చిలో కేక్ కటింగ్ మిర్యాలగూడ రోడ్ లోని న్యూ జెరూసలేం చర్చిలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు చెప్పిన ప్రేమ సంతోషము సమాధానము క్షమాపణ కలిగి ఉండాలని పాస్టర్ ఏసుక్రీస్తు చెప్పిన ప్రేమ సంతోషము సమాధానము క్షమాపణ కలిగి ఉండాలని పాస్టర్ తీగ లజాన్ శాస్త్రి అన్నారు. ప్రత్యేక పాటలు ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర క్యాలెండర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉమా షకీనా, భాను ప్రకాష్, సిహెచ్ రవి, జోసఫ్, వీరబాబు, సంపత్, రాజు, జనార్ధన్, జ్యోషి రాయ్, నిస్సీ తదితరులు పాల్గొన్నారు.

## షాలోమ్ వర్షిప్ సెంటర్‌లో క్రిస్మస్ ఆరాధన

**నల్లగొండ,డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** షాలోమ్ వర్షిప్ సెంటర్, సుందరయ్య కాలనీలో క్రిస్మస్ ఆరాధన మరియు కార్యక్రమాలు బాగా జరిగాయి. బిషప్ డాక్టర్ సుధీర్ కుమార్ జిల్లెళ్ల క్రిస్మస్ సందేశాన్ని అందించారు. చర్చి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. మిసెస్ ప్రిస్సిల్లా, సత్య జ్యోతి,




సోదరులు డేవిడ్ రాజ్, ముత్తు, ప్రవీణ్, లాజరస్, శేఖర్, రెడ్డి, మణిక్యం, సోదరీమణులు అనిత, ఉమ, వినోదా మరియు భక్తులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కేక్ కటిం గ్ తరువాత హాజరైన పిల్లలు అందరికి విలువైన బహుమతులు పంపిణీ చేశారు. యవ్వ నస్తులు, పిల్లలందరు గాన ప్రతిగానములు, నాట్యములతో క్రిస్మస్ కార్యక్రమం చాలా ఆనందమయంగా కొనసాగింది సాగింది.ద

## కావేనెంట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


**నల్లగొండ,డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** అవుట్ డోర్ స్టేడియం డైట్ వద్ద ఉన్న కవనెంట్ చర్చిలో ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ జి.సాల్మన్ మాట్లాడుతూ యేసు క్రీస్తు లోకమును



ప్రేమించి ప్రపంచానికి దిగి వచ్చాడని కొనియాడారు. మంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యెహోను, రూతు, రాజశేఖర్, తేజ, లక్ష్మి, ప్రభు, మాధవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ ఇవాంజిలికల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**నల్లగొండ,డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** గ్రేస్ ఇవాంజెలికల్ చర్చిలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా పెద్ద బండలో క్రిస్మస్ క్రిబ్‌ను ప్రత్యేకంగా అలంకరించారు.పాస్టర్ పెద్ద బండలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ మోజెస్, రెవరేండ్ శాంతి వర్ధన్



క్రిస్మస్ సందేశాన్ని బోధించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఆనందమయ, విలియం కేరి, శేఖర్,సురేష్, ఫిలిప్, సుదర్శన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్ప సర్పంచ్‌కి సన్మానం

**యాదాద్రి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మ కూర్ యం మండల కేంద్రంలోని కురుమ సంఘంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉప్ప సర్పంచ్గా గెలిచినటువంటి మజ్జిగ నరేష్ కురుమ ని నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మరియు నాంచారి పేట గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం



గారు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# అరుణాచల శివ సేవ సత్సంగం సేవలను అభినందించిన రామకృష్ణ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):**
శీతకాలంలో చలి గాలులకు ఇబ్బంది పడుతున్న పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో అరుణాచల శివ సేవ సత్సంగం ఆధ్వర్యంలో ఉన్ని దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్సంగం సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ రెడ్డి గారు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, అరుణాచల శివ సేవ సత్సంగం వారు పేదల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య)**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిలలో నిర్వహించిన వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బెతనీ ఎంబీ చర్చిను





ఎమ్మెల్యే సందర్శించి, అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మైలర్ దేవపల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్‌లో ఉన్న ఎలోహిమ్ గ్రేస్ గాస్పల్ చర్చిను సందర్శించి క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మించిన రోజైన క్రిస్మస్ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. సమాజంలో శాంతి, ప్రేమ, కరుణ పెంపొందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు విశ్వాసులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో అక్రమ డ్రైనేజీ..

### హరిజన బస్తీలకు మూరుగునీరు!


### పోతర్ల సంగయ్య యాదవ్ కన్వెన్షన్ యజమాన్యం

**మహేశ్వరం, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):**
మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పోతర్ల సంగయ్య కన్వెన్షన్‌లో అక్రమంగా నిర్మించిన అండర్ డ్రైనేజీ మూరుగునీరు 4,5,6,7 వార్డుల హరిజన బస్తీల చిన్న డ్రైనేజీలలోకి వదులుతున్నారు. సెప్టిక్





ట్యాంక్‌లు నిర్మించకుండా ఈ మలినాలు బస్తీల్లోకి చేరడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీఎస్ వై కన్వెన్షన్ యజమానులు పి.అంబయ్య యాదవ్, పి.శ్రీనివాస్ యాదవ్, పి.శ్రీశైలం యాదవ్‌లు మహేశ్వరం-పులిమామిడి రోడ్డు (ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనా సీసీ రోడ్)ను దౌర్జన్యంగా తవ్వి మూరుగునీటి డ్రైనేజీ దారి చేస్తున్నారు. ఆర్ & బి, పంచాయతీరాజ్ చట్టాల ప్రకారం వీరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బంగారు గళ్ళ లాజర్, వత్తుల రఘుపతి, అల్లే కుమార్, గద్దగుటి జంగయ్య, పుట్లగారి చందు, తదితరులు పాల్గొని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అక్రమాల వల్ల బస్తీల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.





# వాజ్‌పేయి దేశానికి స్థిరమైన పాలన అందించిన మహానేత: చేడం వెంకట రమణ

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):**
మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో, చేడం వెంకట రమణ గుప్త కార్యాలయం ఆవరణలో కాటేడాన్ చౌరస్తా వద్ద గురువారం భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు, తొలి అధ్యక్షులు, మాజీ ప్రధాని, భారతరత్న గ్రహీత స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ డివిజన్-2 అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చేడం వెంకట రమణ గుప్తా మాట్లాడుతూ "అణువణువునా దేశభక్తి, కణకణమున హిందుత్వానురక్తి కలిగిన మహనీయుడు అటల్ జీ. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా నేలపైనే చూపు ఉంచిన సమున్నత జ్ఞానమూర్తి. తన మాటతో ప్రజలను మంత్రముగ్ధులను చేసిన అసామాన్య వచోధృతి కలిగిన నేత. తన తనువు, మనస్సు, సర్వం భరతమాతకే అంకితం చేసిన త్యాగశీలి, అజాతశత్రువు" అని కొనియాడారు.

అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి స్థిరమైన పాలన అందించారని, మంచి పరిపాలనతో పాటు రక్షణ రంగంలో ఎన్నో కీలక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా ప్రజలందరికీ సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి, సీనియర్ నాయకులు జోగి రవి, అడికే రాజు, చేడం వెంకట రమణ గుప్తా, బొమ్మరాజు నరసింహ, నెరుట్ల జగన్, రావుల భాస్కర్, బల్ల శ్రీనివాస్, గూడూరి అంజి, గుడిపల్లి శేఖర్ రామారావు, శ్రావణ్, చంద్రశేఖర్, కొండల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## 2047 నాటికి తెలంగాణ రైతు తలసరి ఆదాయం

# రూ.12.53 లక్షలకు పెంపే లక్ష్యం

### - వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):**
2047 నాటికి తెలంగాణ రైతు తలసరి ఆదాయం సంవత్సరానికి రూ.12,53,733కు పెరిగేలా ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, ఐఏఎస్ తెలిపారు. ఇందుకోసం పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, తృణ ధాన్యాలు, అపరాల సాగు విస్తీర్ణాన్ని భారీగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు కేంద్రంగా ఉన్న శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించి, వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు రైతుల నుంచి నేరుగా కూరగాయలు సేకరించే కలెక్షన్ సెంటర్లు, మార్కెటింగ్ మౌలిక వసతులను విస్తరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పండ్ల సాగును ప్రస్తుతం ఉన్న 4.5 లక్షల ఎకరాల నుంచి 12 లక్షల ఎకరాలకు, కూరగాయల సాగును 10 లక్షల ఎకరాలకు, సుగంధ ద్రవ్యాల సాగును 6 లక్షల ఎకరాలకు పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. మామిడి తదితర పండ్ల ఎగుమతుల కోసం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో వేపర్ హీట్ ట్రీట్మెంట్, ఇర్రేడియేషన్ ట్రీట్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అలాగే 10 లక్షల ఎకరాల్లో తృణ ధాన్యాలు, 7 లక్షల ఎకరాల్లో అపరాల సాగు అవసరమని పేర్కొన్నారు. 2025 నాటికి పామాయిల్ సాగును 2.7 లక్షల ఎకరాల నుంచి 12 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో పాటు, పట్టు పరిశ్రమలో మల్బరీ ఉత్పత్తిని ఐదు రెట్లు, టస్సర్ సిల్క్ ఉత్పత్తిని ఎనిమిది రెట్లు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. మైక్రో ఇరిగేషన్‌ను 40 లక్షల ఎకరాలకు విస్తరించడం, హెక్టారుకు 9 కిలోవాట్ల ఫామ్ పవర్ సామర్థ్యం పెంపు, 50 లక్షల టన్నుల కోల్డ్ చైన్ సామర్థ్యం, మరో 50 లక్షల మెట్రిక్ టన్నుల వేర్‌హౌసింగ్ సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు.


విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ఆర్ఎఫ్ఐడీ లైబ్రరీ, యూనివర్సిటీ నర్సరీ, అక్షయ డైనింగ్ హాల్‌ను సురేంద్ర మోహన్ సందర్శించారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల పరిశోధన క్షేత్రాలను పరిశీలించి రైతులకు ఉపయోగపడే పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన పర్స్పెక్టివ్ ప్లాన్‌ను వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి వివరించారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక లోకల్ మార్కెట్ ఏర్పాటు చేస్తే కూరగాయల సాగు విస్తరిస్తుందని, ఉద్యాన రంగంలో పెట్టే ప్రతి రూపాయికి నాలుగు రూపాయల లాభం వస్తుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ ఆయిల్ ఫెడ్ ఓఎస్డీ డాక్టర్ కిరణ్ కుమార్, వర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు, టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ సునందిని, కూరగాయల పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ డి. అనిత కుమారి, ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్‌తో డిగ్రీ విద్యార్థి విక్రమ్ మృతి

**మహేశ్వరం, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం డెబ్బడగూడ గ్రామానికి చెందిన వాస్పూరి శ్రీకాంత్ తెలిపిన, వివరాలు ప్రకారం తమ్ముడు వాస్పూరి విక్రమ్ వయసు 20 సంవత్సరాలు నారాయణగూడలోని బీజేఆర్ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి సమాచారంతో, విక్రమ్ ఇంటి నుంచి సుమారు రూ.1,00,000. ఒక లక్ష రూపాయలు తీసుకుని ఫన్ ఇన్ ఎక్స్చేంజ్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడి పెట్టగా, బెట్టింగ్‌లో మొత్తం డబ్బు కోల్పోయాడు. డబ్బు నష్టం జరిగిన విషయమై తల్లిదండ్రులు ప్రశ్నిస్తే భయంతో, 23వ తేదీ సాయంత్రం సుమారు 7 గంటలకు తన వ్యవసాయ పొలాలకు వెళ్లి పారాఫోర్స్ అనే హెర్బిసైడ్‌ను సేవించాడు.అ తరువాత అనుమానం కలిగిన తన అన్న శ్రీకాంత్, పొలాలకు వెళ్లగా, విక్రమ్ అచేతన స్థితిలో నేలపై పడివుండడం గమనించారు.

వెంటనే చికిత్స నిమిత్తం యశోదా ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజాము విక్రమ్ మృతి చెందాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బు నష్టం కారణంగా వచ్చిన మానసిక ఒత్తిడే విక్రమ్ మరణానికి





కారణమని ఫిర్యాదుదారు పేర్కొనగా, ఈ సంఘటనలో ఎవరిపైనా అనుమానం లేదని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.ప్రస్తుతం యువత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై అధికంగా ఆసక్తి చూపుతున్నట్లు పోలీసుల గమనికకు వచ్చింది. తక్షణ లాభాల ఆశ చూపుతూ ఆకర్షించే ఈ యాప్‌లు, ఆర్థిక నష్టాలు, మానసిక ఒత్తిడి, వ్యసనంగా మారడం వంటి తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తు న్నాయి. తల్లిదండ్రులు, సంరక్షకులు విద్యా సంస్థలు యువత కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై వారికి అవగాహన కల్పించాలి. యువత ఆన్‌లైన్ బెట్టింగ్ లేదా జూద కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఏవైనా ఆర్థిక లేదా మానసిక సమస్యలు ఎదురైతే కుటుంబ సభ్యులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని పోలీసుల విజ్ఞప్తి.

చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు పోలీసులకు తెలియజేసి, సమాజంలో అవగాహన పెంచేందుకు సహకరించాలని ప్రజలను కోరుతున్నాము.

## హలో కామ్రేడ్..

# చలో ఖమ్మం

**వలిగొండ, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం పోలేపాక యాదయ్య అధ్యక్షన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. భారత్ గడ్డ పై సిపిఐ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ వంద సంవత్సరంములు నిండి నూట ఒక్కటివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భము జనవరి 18న ఖమ్మం నడిబొడ్డున జరుగు శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు పార్టీ సభ్యులంతా పాల్గొని




జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న అభర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు జరిపింది ,ఆనాడు నిషేధం విధించింది కాన్పూర్ మిరట్ పెషధర్ కేసులు పెట్టి నాయకులను జైళ్ళులలో నిర్బంధించారు, అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచి ప్రజాసంఘాలను నిర్మించి దేశ విముక్తి కొరకు పోరాటం చేసింది తదనంతరము భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి, నిజాంను గద్దె దించటానికి జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500మంది అమరులైన అదరక బెదరక పోరాటం చేసి నిజం నవాబును ప్రారదోలి 10 లక్షల భూమిని పంచి, 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది గరీబ్ హటావో అని చెప్పి బ్యాంకులను చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐది, అని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, మండల కార్యవర్గ సభ్యులు పులిపలుపుల మల్లేశం, సలబద్రి రవీందర్, నరిగె యాదయ్య, సుద్దాల సాయికుమార్, బుడిగె సుదర్శన్, కట్ల యాదగిరి, మారోజు నరసింహచారి, సలిగంజి కృష్ణ కుమార్, యాస జనార్దన్ రెడ్డి, సోప్పరి వెంకటేశం, కోయగురి మల్లయ్య, పోసినబోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY










# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అటల్ బిహారి వాజ్ పేయి జయంతి వేడుకలు

**కోరుట్ల, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** కోరుట్ల పట్టణం లోని రామ్ నగర్ లో అటల్ జి శత జయంతి కార్యక్రమంలో భాగంగ అటల్ జి విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి చాకలి ఐలమ్మ చౌక్ వద్ద వాజ్ పాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు గారు మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్ పేయి ప్రజాలోంచి వచ్చిన మనిషి అని రాజకీయ దృఢ సంఖల్పం కలిగిన వాజ్ పేయి 1999 అక్టోబర్ 13 న భారత ప్రధానిగా రెండవ పర్యాయం బాధ్యతలు చేపట్టి కొత్త సంకిర్ణ ప్రభుత్వం నేషనల్ డెమోక్రాటిక్ ఆలయన్స్ కు నాయకత్వం వహించారు.

ఆయన 101 వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి అలాగే ఢిల్లీలోని ఆయన సమాధి సైదవ అటల్ వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు కేంద్ర నాయకులు నివాళులు అర్పించారు అని కొనియాడారు అలాగే అటల్ జి విగ్రహం జిల్లాలోనే కోరుట్ల పట్టణంలో ఉండడం మన అదృష్టం అని కోరుట్ల పట్టణ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే మన నిజామాబాద్ పార్లమెంటు ప్రతి నియోజకవర్గంలో భారతరత్న అటల్ బిహారి పాయ్ యొక్క విగ్రహాల ను స్థాపించాలని పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ తో మాట్లాడి విగ్రహావిష్కరణలకు ఎలాగైనా పూర్తి మద్దతు ఉండేలా ఒప్పిస్తామని అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు ఏలేటి నరేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ అటల్ అభయాన్ కన్వీనర్ తిరుమల వాసు యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొణికెల నవీన్ గారు మాట్లాడుతూ భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి భారత దేశ అత్యుత్తమ ప్రధాన మంత్రులు ఒకరిగా అటల్ బిహారీ వాజ్పేయికి గుర్తింపు ఉంది ఆయన మూడుసార్లు ప్రధానిగా ఎంపికయ్యారు తొలిసారి ఒకే ఒక రోజు ప్రధానిగా వ్యవహరించారు ఫుక్రాన్ అను పరీక్షలు పాకిస్తాన్ కు స్నేహస్తం అదే పాకిస్తాన్తో కార్గిల్ యుద్ధం లాంటివాన్ని వాజ్పాయ్ హయాంలోనే జరిగాయి భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన వాజ్ పేయి ప్రత్యేక గుర్తింపు ఉంది అత్యుత్తమ ప్రధానంలో ఒకరిగా ఆయన ఐదు దశాబ్దాల పాటు పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారు. వాజ్పాయ్ 9సార్లు సార్లు లోక్సభ సభ్యుడిగా రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు ప్రతిపక్ష నేతగా కేంద్రమంత్రిగా పార్లమెంటులోని వివిధ స్టాండింగ్ కమిటీల చైర్మన్గా పనిచేసిన ఆయన మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా సేవలు అందించారు అని కొనియాడారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో లో పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఎర్రరాజేందర్ సీనియర్ నాయకులు ఇందూరి సత్యం ,తునికి భాస్కర్, సుదవేణి మహేష్,చిరుమల్ల ధనుంజయ్ గిన్నెల శ్రీకాంత్ ,పోతూగంటి శ్రీనివాస్ రాధారపు సత్యనారాయణ గుద్దేటి రాజేందర్ ఉరుమళ్ళ బ్రహ్మం చిట్యాల రాజేందర్ ఉపాధ్యక్షులు మేకల గణేష్ మైదం సత్యనారాయణ గొనె రాజారామ్ వల్లోజీ నగేష్ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి బీజేవైఎం అధ్యక్షులు కలల సాయి చంద్ దమ్మ సంతోష్ మరిపెల్లి నవీన్ రాగంశెట్టి సాయి ఎడమన పెల్లి సాయి కృష్ణ ప్రేమ్ సాగర్ రాహుల్ హనుమంతు తదితర బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

**నివాళులర్పించిన కన్నెకంటి వెంకటేశ్వరా చారి**

**రామన్నపేట, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య):** మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత అటల్ బిహారీ వాజ్పేయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ మునిపంపుల, కన్నెకంటి వెంకటేశ్వరా చారి అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. అటల్ వాజ్పేయి 101వ జయంతిని మునిపంపుల బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిస్థితిలు మారిన వ్యక్తిత్వం చంపుకోకుండా నిలబడిన గొప్ప మహానేత అని గుర్తు చేశారు. అవకాశం కోసం రంగులు మార్చకుండా విలువలతో



కూడిన రాజకీయం చేసిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని వివరించారు.


అధికారం కోసం విలువలు మారుస్తున్న నాయకులకు కరదీపిక లాంటి గొప్ప వ్యక్తి అని, శత్రువులు సైతం శభాష్ అనే గొప్ప నాయకుడు. పదవి పాకులాడకుండా ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన బీజేపీ శిఖర సమానుడని వివరించారు. ఆయన నేటి యువతకు ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డోగిపర్తి భాస్కర్, ఏలూరు రవి ,వార్డు మెంబర్స్ యాదాసు లక్ష్మణ్ ,గుంటోజు కృష్ణమాచారి, కొమ్ము యాదయ్య ,గుండల అంజయ్య, కోడారి వెంకటేష్, చోల్లేటి చంద్రశేఖర్ చారి, శ్రీనివాస్ ,బేతి శ్రీనివాస్ ,గంజి రాధాకిషన్, బూడిద కిరణ్, మామిండ్ల కృష్ణ, కర్నాటి నరేష్ నేత ,ఆదొండ హరినాథ్, తెల్కలపల్లి గిరి ,బూడిద కిషన్, పాలల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# “అమ్మ”కు ఆత్మీయత..

# బిడ్డకు భరోసా కల్పిస్తున్న 102 సేవలు

**మోత్కూరు, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** శిశు మరణాల రేటు తగ్గించడమే లక్ష్యంగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 102 అమ్మబడి సేవలు యాదాద్రి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అందుతున్నాయి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 6 అమ్మ ఒడి వాహనాలలో గర్భిణీ మహిళలు, బాలింతలకు నిరంతరం సేవలందిస్తున్నాయి. గర్భిణీ మహిళలు గర్భధారణ మొదలైన నాటి నుంచి డెలివరీ అనంతరం కూడా తల్లి బిడ్డలు సురక్షితంగా ఇంటికి చేరేవరకు ఈ సేవలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతినెల నిర్వహించే ఆంటీ నెటాల్ చెకప్ లను గర్భిణీలను మాతా బిబిశిశు ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లు, జిల్లా ఆస్పత్రులకు 102 వాహనాల ద్వారా తరలిస్తున్నారు. సరైన సమయానికి వైద్య





పరీక్షలు జరగడం వల్ల గర్భిణీ మహిళలకు ఎలాంటి అవాంతరాలకు లేకుండా ప్రసవాలు సజావుగా జరుగుతున్నాయని జిల్లా వైద్యాధికారులు తెలిపారు.

అదేవిధంగా డెలివరీ అనంతరం తల్లి బిడ్డ (ఇద్దరినీ) క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యతలను 102 వాహనాలు నిర్వర్తిస్తున్నాయి. డెలివరీ అనంతరం నెలవారీ టీకాలు శిశు ఆరోగ్య పరీక్షలు వంటి సేవలను కూడా అమ్మ ఒడి వాహనాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆశా కార్యకర్తలు, ప్రతి గర్భిణి వివరాలను సేకరించి ముందస్తుగా ఎప్పటికప్పుడు 102 సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నారు.

గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం వల్ల రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలను ముందే గుర్తించటానికి వీలుంటుంది. తద్వారా గర్భిణీలకు ఇతర హానికరమైన (భగహార భోజనం, చిరుతిండి తీసుకోకుండా ) పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆశ కార్యకర్తలు సూచిస్తుంటారు.

అదేవిధంగా శిశువు గర్భంలో కదలికల పర్యవేక్షణ కూడా సమర్థవంతగా జరుగుతుంది. ఈ సేవలను వల్ల శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందని అధికారులు పేర్కొన్నారు. గర్భిణీ మహిళలు తరుచుగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి, వైద్య సేవలు పొందేందుకు 102 వాహనాలు కీలకంగా మారాయి. జిల్లాలో 102, సేవలను అమ్మకు ఆత్మీయత, బిడ్డకు భరోసాగా నిలుస్తూ మాతా బిశిశు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా 102 అధికారులు పేర్కొన్నారు.

### 102 సేవలు ఉపయోగించుకోవాలి..



ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరూ అమ్మ ఒడి 102 సేవలను ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహిస్తున్నట్లు సలీం తెలిపారు.

**- షేక్ సలీం**
**ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్**

### గర్భిణీ స్త్రీలకు వైద్యం అందించుటకు అందుబాటులో నిరంతరం కృషి..

**- 102 కెప్టెన్ బైరు యాకస్వామి**



గర్భిణీ మహిళల పట్ల సేవలందించడంలో ప్రతినిత్యం తాము అందుబాటులో ఉంటున్నాం. గర్భిణీలకు ఇబ్బందులు ఏర్పడినప్పుడు సకాలంలో అస్పత్రులకు తరలించడమే మా ప్రధాన బాధ్యత అని యాకస్వామి పేర్కొన్నారు.

### గర్భిణీలకు ఇబ్బందులు లేకుండా నిరంతరం అందుబాటులో 102 వాహనాలు...

యాదాద్రి జిల్లా 102 ఇంచార్జి ధూపాటి మహేష్ కుమార్ అమ్మ ఒడి వాహనాలు అందుబాటులో నిరంతరం ఉండటంవల్ల గర్భిణీ మహిళలకు రవాణా చాలా సౌకర్యవంతంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు సంఖ్య పెరగడానికి ఈ వాహనాలు సత్ఫలితాలు నిలిచాయని 102 జిల్లా ఇంచార్జి ధూపాటి మహేష్ కుమార్ పేర్కొన్నారు.



## కేపీల్ ఆక్షన్ టీం 2026లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు


**కోరుట్ల, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు స్మారకార్థం కోరుట్ల పట్టణంలో నిర్వహిస్తున్న కేపీఎల్ టీం ఆక్షన్ లో కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో గురువారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన ఇట్టి టోర్నమెంట్ లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. క్రీడల్లో గెలుపోవటములను సమానంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** మండలంలో క్రైస్తవులు క్రిస్మస్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గిల్గా ల్, బాపిస్ట్ ,




యోహెూవా అగ్ని, ఆగాపే ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మండలంలోని జూలూరు ఆగాపే ప్రార్థన మందిరంలో పాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రార్థన మందిరంలో పాస్టర్ శ్రీనివాస్, పాస్టర్ కిన్లి తిమోతి, దేవిడ్, తిమోతి రాజు, పాస్టర్ జాషువా లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ దాసరి నరసింహ, జల్లా వెంకటేష్ ,తదితరులు హాజరయ్యారు.

## ఏఎస్సై నుండి ఎస్ఐగా పదోన్నతి పొందిన కాటేపల్లి వాసి మంత్రి గోవర్ధన్

**మోటకొండూరు, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం లో కాటేపల్లి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన మంత్రి గోవర్ధన్ 1990 సంవత్సరం లో కానిస్టేబుల్ గా భర్తీ అయ్యి అంచెలంచెలుగా ఎదుగుతూ చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్సై గా గా విధులు నిర్వర్తిస్తు ఎస్సై గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారికి కాటేపల్లి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైగా పదోన్నతి పొందిన గోవర్ధన్ రాచకొండ కమిషనరేట్ పరిధిలా విధులు నిర్వహించబోతున్నారు..



## రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన మలక్‌పేట్ కార్వాన పాఠశాల విద్యార్థులు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల ఆధ్వర్యంలో తుర్కపల్లిలో జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 14,17, 19, క్రీడల్లో హైదరాబాద్ జిల్లాకు చెందిన దేశ్ ముఖి గురుకుల పాఠశాల చెందిన విద్యార్థులు అండర్ 14 విభాగంలో ఖో ఖో లో ప్రథమ బహుమతి సాధించారు. ఈ క్రీడల్లో భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ ముఖి గ్రామం కార్వాన్ మలక్ పే ట గురుకుల



విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించారు. అండర్ 14 విభాగంలో ఉమేష్ 100 మీటర్స్ లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి, అండర్ 17 విభాగంలో టి. అరుణ్ 1500 మీటర్లు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి , 800 మీటర్లలో తృతీయ బహుమతి సాధించారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలను హైదరాబాద్ ఏ జీవో కె. వెంకట్ రావు, హైదరాబాద్ ఆర్ సి ఓ గౌతమ్ కుమార్ రెడ్డి, మలక్పేట్ కార్వాన్ పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్వేత, ఏటీపీ వి. హరికుమార్, డిడబ్ల్యూఎండి అజార్, పి డి ఎస్ పి హేమంత్ కుమార్, ఎం. సతీష్, ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** మండలంలోని దాచారం గ్రామానికి చెందిన సూరారం పరుశరాములు ఇటీవల ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల ఆ గ్రామ సర్పంచ్ కర్నే జ్యోతి సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన పరశురాములు కుటుంబ సభ్యులకు గురువారం నాడు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీమనబోయిన అయిలయ్య, మాజీ ఉపసర్పంచ్ ముంగపట్ల ధనమ్మ మల్లయ్య, స్థానికులు పామనుగళ్ళ రవి, తాటిపాముల మహేష్, బీమన బోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములను దర్శించుకున్న శఠకోప ముని రామనూజ జీయర్ స్వాములు

**మోత్కూరు, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్రీ విల్లి పుత్తూరు స్వామి మనవాళ్ళ మమునుల సన్నిధి 24వ పీఠాధిపతులు గురువారం నాడు మండలంలోని దాచార గ్రామంలోని సీతారాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు



ఇక్కడ దేవతలను చూసి ముగ్ధులైయ్యారు. అనంతరం వారు దేవాలయానికి వచ్చిన భక్తులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కర్నే జ్యోతి అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య మహానాధికారి, ధర్మకర్తలు గ్రామ పెద్దలు అర్చకులు పాల్గొన్నారు.

## ఎస్పి సునీత రెడ్డికి ఆత్మీయ సన్మానం

**వనపర్తి, డిసెంబర్ 25 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల వనపర్తి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్.పి) డి. సునీత రెడ్డి నూతన బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సునీత రెడ్డిని గురువారం నాడు సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర



మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు పిశాటి జంగారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన ఎస్.పి సునీత రెడ్డి జర్నలిస్టులతో మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు

**మోత్కూరు, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో నిరుపేదలకు నిరంతరం ప్రజాసేవలు అందిస్తున్న ఆరాధ్య ఫౌండే షన్ చైర్మెన్ తాడోజు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు మోత్కూరు పట్టణం లోని శ్రీకాంతా చారి చౌరస్తా వద్ద గురువారం నాడు ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ



ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గనగాని నర్సింహ్మా మాట్లాడుతూ ప్రతినిత్యం రాష్ట్రంలో ఎక్కడ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకొని తన శాయశక్తులుగా ఆర్థిక సహాయాలు అందిస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ శ్రీకాంత్ రాజ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్య క్షులు ధబ్బేటి సోంబాబు, రాష్ట్ర, జిల్లా నాయకులు కల్వల నరేష్, నాయ కులు గిరగాని వీరేందర్, స్థానికులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల పక్కీర్ ,అంబటి విజయ్ కుమార్ గౌడ్, బుంగ యాదయ్య కొత్తకొండ భాస్కర్, పల్లెపంగ నర్సింహ్మా నిలిగొండ మత్స్యగిరి, నోముల రమేష్ నేత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర సోమిరెడ్డిని సన్మానించిన బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి



సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ని బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం...

### రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** కోరుట్ల పట్టణ 21వ వార్డులో సయ్యద్ ఖదీర్ హజ్గిరి లు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం గురువారం చేపట్టగా ఇట్టి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్యతరగతి ప్రజల కల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రోసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాపిస్టు చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలు

**- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, డిసెంబర్ 25(వార్త వేదిక సూర్య):** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ నందు వున్న బాపిస్టు చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ యేసు క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే పలువురు మహిళలకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరుపున క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్



గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు మల్లీశ్వరి రెడ్డి, డివిజన్ మహిళ అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగ రాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, గుత్తా లక్ష్మారెడ్డి, కె.కె.ఎల్.గౌడ్, అనిల్, రుద్ర యాదగిరి మరియు చర్చి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,దైవ సేవకులు, నాయకులు మహిళలు యువత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు

**- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**ఎల్ బి నగర్, డిసెంబర్ 25(వార్త వేదిక సూర్య):** భారతరత్న, భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగానీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విచ్చేసి శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో మహానేత అటల్ బిహారీ వాజ్పేయి గారు దేశ సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంస్కరణలకు నాంది పలికిన గొప్ప దూరదృష్టి గల నాయకుడని . కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరినీ కలుపుకుని వెళ్లిన నాయకత్వం ఆయనకే చెల్లుతుందన్నారు.

దేశ భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, సువర్ణ చతుర్భుజ రహదారి ప్రాజెక్ట్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో గౌరవ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. యువత అటల్ బిహారీ వాజ్పేయి గారి జీవితం, ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



అటల్ బిహారీ చూపిన మార్గంలో నడుస్తూ భారతీయ జనతా పార్టీ ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉగాది ఎల్లప్ప, సెన్సార్ బోర్డ్ సభ్యులు అప్పారావు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఎర్రవెల్లి సత్యనారాయణ గోవింద చారి, వస్పరి వెంకటేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత, పార్వతి సుజాత, యు శక్తి సింగ్, మర్రి మధుసూదన్ రెడ్డి జంగారెడ్డి, వెంకట్రెడ్డి, తోట వెంకటనారాయణ, ఓంకార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






## మోత్కూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మోత్కూరు, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో సి.హెచ్.ఐ. సెర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం నాడు చర్చిలో క్రైస్తవులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రాజారత్నం క్రైస్తవులు సోమేశ్వర్, పాలడుగు దేవదాసు, సోమయ్య, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పాలడుగు సర్పంచ్ భగవంత్ గౌడ్

**మోత్కూరు, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు చర్చిలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని గురువారం నాడు కేక్ కట్ చేసి ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా



పాలడుగు గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్ గౌడ్ చర్చి కి వెళ్లి క్రైస్తవ సోదరీ, సోదరీమణులకు, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు..

## పి.ఆర్.టి.యు.రాష్ట్ర అకాడమిక్ గైడెన్స్ చైర్మన్‌గా రామ్మోహన్ రావు నియామకం

**మోత్కూరు, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** బి.ఆర్. టి.యు రాష్ట్ర అకాడమిక్ గైడెన్స్ చైర్మన్ గా అడ్డ గూడూరు మండల కేంద్రానికి చెందిన జాలిగామ రామ్మోహన్ రావు నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పుల్గం దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షం గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పి.ఆర్. టి యు. రాష్ట్ర గైడెన్స్ కమిటీ చైర్మన్ గా నియమితులైన రామ్మోహన్ రావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా పి.ఆర్. టి.యు.లో మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు అనేక పదవులు చేపట్టానని, తన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ తనను పి.ఆర్. టి.యు కమిటీ చైర్మన్‌గా నియమించారని తెలిపారు. తనపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర కమిటీ నాయకత్వానికి రామ్మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.



## ధాచారం సర్పంచ్ కర్నె జ్యోతికి ఆత్మీయ సన్మానం..

**మోత్కూరు, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** మండలంలోని దాచారం గ్రామానికి చెందిన కర్నే జ్యోతిబివీరేశం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ సామాజిక వర్గానికి చెందిన జ్యోతిని ఆ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు గురువారం నాడు హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీర



శైవ లింగయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కవిత, దేశముఖ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘటాల సోమేశ్వర్ జిల్లా అధ్యక్షులు జిలుగు అడిమప్ప ప్రధాన కార్యదర్శి మల్లప్ప మండలం సంఘం అధ్యక్షులు వట్టూరి అంజయ్య,, గుండా వీరేశం, సురుగు సురేష్,, ఎం శేఖర్, ఎం మురళి, డి నాగప్ప, జలంధర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాజ్ పాయి జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని వాజ్ పాయి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు . ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాయిష్ , మండల ప్రెసిడెంట్ మేకల రవీందర్ రెడ్డి ,జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏ. శ్రీను, జి. ప్రభాకర్ ,టౌన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ అంబదాస్ , నాయకులు సిహెచ్. బిక్షపతి, వి రాజు , అంజయ్య, మధుసూదన్ రెడ్డి, మేకల చంద్రవాస్ , సిద్ధ గొని భాను, కే. శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నాగినేనిపల్లి సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప 5,000 ఆర్థిక సహాయం

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామానికి చెందిన ఎడ్జర్ల బాలయ్య ఇటీవలి మరణించారు. వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ బట్కిరి జ్యోతి



బీరప్ప ఆధ్వర్యంలో వార్డు మెంబర్లతో కలిసి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప 5000, ఉప సర్పంచ్ రామిడి దయాకర్ రెడ్డి 3000, వార్డు సభ్యులు ఏడీజర్ల భవాని బాలకృష్ణ 1000,రూపాయలు మొత్తం 9000 ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## సర్పంచ్ నామని జగన్నాధంకు సన్మానం

**గట్టుప్పల, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** గట్టుప్పల గ్రామంలో ఎస్సీ కాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో డిసిసి ఉపాధ్యక్షులు దండు యాదగిరి రెడ్డి నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచ్ నామాని జగన్నాథం ఉప



సర్పంచ్ శ్రీ ఖమ్మం లక్ష్మయ్య 11వ వార్డు సభ్యులు మొద్దు గణేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల అంజయ్య కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశంకు ఎమ్మార్పీఎస్ తరఫున ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్పాయ్ సేవలు మరువలేనివి

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్**

**మండల కేంద్రంలో జయంతి వేడుకలు**

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు**

**మోటకొండూరు, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి ఎంతో సేవ చేశాడని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్ అన్నారు . మోటకొండూరు మండల కేంద్రంలో



మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ జయంతి సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తండా కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్,నూతన వార్డు సభ్యులు రేగు మల్లేష్, బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, దేవరకొండ శంకర్, రేగు నాగరాజు, జివిలికపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతే...

**మనువాదం అశాస్త్రీయమైనది .**

**ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్ తోనే దేశానికి ప్రమాదం.**

**రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి.**

**కెవిపిఎస్ సామాజిక ప్రజాసంఘాల నేతలు**

**నల్లగొండ,డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైన మనుధర్మ శాస్త్రమేనని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు.

అశాస్త్రీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలని,ఈ దేశ బహుజన సామాజిక వాదులంతా మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని డా.బి.ఆర్ అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో వేలాది మంది దళిత బహుజనలతో కలిసి దగ్ధం చేశారని గుర్తు చేశారు.ఈ

సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ సామాజిక ప్రజా సంఘాల తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం, ప్రగతిశీల యువజన సంఘం,మాల మహనాడు)ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రానికి సంబంధించిన ప్రతులను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోలి సైదులు,గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న,మాలల ఐక్యవేదిక జిల్లా నాయకుడు అద్దంకి రవీందర్,మాల మహానాడు జాతీయ కార్యదర్శి తెలగమల యాదగిరి,కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ్మా, కెవిపిఎస్ మండల కార్యదర్శి బొల్లు రవీందర్,సిఐటియు పట్టణ కన్వీనర్ ఔట రవీందర్,సిఐటియు జిల్లా నాయకులు దండంపల్లి సత్తయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,కెవిపిఎస్ పట్టణ నాయకులు కోటా సైదులు, నలుప రాజు సైదులు,మురళి సిహెచ్ తిరుపతయ్య,గోలి మల్లేష్,జయచందన్,పెరికే నరసింహ,చింత రామలింగయ్య, సైదులు పాల్గొన్నారు.

# బేతెస్ద గాస్పెల్ మినిస్ట్రీస్ అనాథ పిల్లల ఆశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం**

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణం టీచర్స్ కాలనీ వద్ద గల బెతేస్దా గాస్పల్ మినిస్ట్రీస్ వారి అనాథ పిల్లల ఆశ్రమంలో ఈరోజు సంస్థ ఫౌండర్ చైర్మన్ వల్లూరి జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు సంస్థ నిర్వాహకులు అనాథ పిల్లలతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ప్రపంచ శాంతికి క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో నడుస్తూ భువనగిరి పట్టణంలో గాస్పల్ మినిస్ట్రీస్ వారు ముఖ్యంగా ఫౌండర్ చైర్మన్ జాన్ ప్రసాద్ గారి నేతృత్వంలో రెండు దశాబ్దాలుగా అనాథ పిల్లల ఆశ్రమం నిర్వహించడం వారికి



నిస్వార్థ సేవ చేయడం అభినందనీయమని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్



బర్రె జహంగీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్ ,రెవరెండ్ దినకర్, పాస్టర్ జాన్సన్,పాలడుగు శేఖర్, ఎండి మజర్ , వస్తూపుల సాయి తదితరులు పాల్గొన్నారు







# రైతులను మోసం చేస్తున్న వాయుపుత్ర రైస్ మిల్ నిర్వాహకులు

**2 లేదా 3 క్వింటాల బియ్యందోచుకుంటున్నారు**

**కోళ్లపడకల్ రైస్ మిల్ యజమాన్యం**

**మహేశ్వరం, డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలోని వాయుపుత్ర రైస్ మిల్‌లో అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. బియ్యం పట్టించడానికి వచ్చే రైతుల నుంచి 2 నుంచి 3 క్వింటాల్ వరకు బియ్యాన్ని అక్రమంగా దోచుకుంటున్నారు. ఈ మోసానికి గురైన రైతులు అధికారుల నుంచి తీవ్ర చర్యలు, మిల్ సీజ్ చేయాలని కోరుతున్నారు.రైస్ మిల్‌కు బియ్యం తీసుకువచ్చే రైతులు తమ నుంచి తక్కువ మొత్తం బియ్యం ఎందుకు వస్తుందని అడిగినప్పుడు యాజమాన్యం అంతే వస్తాయి, ఎవరికైనా చెప్పుకోండి. అంటూ పొంతన లేని సమాధానం ఇస్తోంది.

ఈ రకమైన మోసాల వల్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ‘ఇలాంటి అక్రమాలు ఆపాలంటే మిల్‌ను సీజ్ చేయాలి అంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు. స్థానికంగా ఈ రైస్ మిల్‌పై ఎన్నో ఫిర్యాదులు వచ్చినా, అధికారుల చర్యలు లేకపోవడం గ్రామవాసుల్లో కలిగించిన ఆగ్రహాన్ని మరింత పెంచుతోంది. సంబంధిత అధికారులు ఈ విషయంలో త్వరగా చర్య తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# మహేశ్వరంలో అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు

**మహేశ్వరం, డిసెంబర్ 25( వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలోని మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జయంతి ని పురస్కరించుకొని మహేశ్వరం లో బిజెపి మండల అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో వాజ్పేయి ఫోటోకు పూలమాలవేసి వారి యొక్క ఆశయాలను స్మరించుకోవడం





జరిగింది అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జాతీయ కిషన్ మోర్చా కార్యదర్శి బస్వ పాపయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి. యువమోర్చా రాష్ట్ర నాయకులు కుండే వెంకటేష్. బీజేపీ జిల్లా నాయకులు ఆయిల్ యాదయ్య గౌడ్. కిసాన్ మోర్చా జిల్లా



ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్. మండల ప్రధాన కార్యదర్శి శ్రవణ్ ,డబిల్ గూడ సర్పంచ్ బుగ్గని యాదయ్య. మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్,బీజేవైఎం జిల్లా నాయకులు బుగ్గని భారత్, ముయ్యాడ శివ, మునావత్ గణేష్,సాయి, టి నాగేశ్వర్, తొంట యాదయ్య నరసింహఎర్ర పాండు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**